# 4

# సేవకుని మనస్సు అవసరమైయున్న ఓ సంఘము

## (1 కొరింథీయులకు 4:1-21)

"క్రీస్తు సేవకులమనియు ... ప్రతి మనుష్యుడు మమ్మును భావింపవలెను" అని చెప్పుచూ పౌలు తన యొక్క 1 కొరింథీయులకు వ్రాసిన పత్రిక నాలుగవ అధ్యాయాన్ని చర్చించుట ప్రారంభించాడు. ఎక్కడైనా సంఘము సమస్యను కలిగి ఉందంటే అది కేవలము ఎల్లప్పుడు కూడా సంఘములోనివారు నేను మొదటివాడిని, దేవుని రాజ్యములో నేనే మొదట అని గుర్తించబడాలనుకోవటం వలననే ఏర్పడుతుంది. వేరు వేరు మతాల మధ్య వివాదాలు సిద్ధాంతము లేదా బోధలో తేడాలు ఉన్నట్లుగా ప్రదర్శించబడతాయి, కానీ ఎప్పుడు కూడ ఆ తేడాలమధ్య దాగియుండేది ప్రధానుడనై యుండాలనే కోరిక లేదా తపన.

ఉదాహరణకు, సువార్తికుడైన నా స్నేహితుడు ఒకడు మరియు నేను కలసి ఒక బల్ల దగ్గర కూర్చుని ఒక చిన్న సంఘమునకు చెందిన ఇద్దరు గొడవపడ్డవారిని సరిచేసి వారి మధ్య తప్పును తీర్చడానికి ప్రయత్నిస్తున్నాము. అయితే అక్కడ విషయమేంటి? బైబిల్ తరగతులలో చిన్న పిల్లలు పాడవచ్చునా లేదా అనేది సమస్య! వారి మధ్య తలెత్తిన ఈ వివాదము చాలా హాస్యాస్పదమైనదిగా ఉంది. ఏది ఏమైనప్పటికి, వారి మధ్యగల నిజమైన సమస్య ఏమిటంటే, పిల్లల పాట కాదు కానీ, దానివెనుక దాగియున్న సమస్య ... "ఎవరు అధికారి?" – వేరొక మాటలో చెప్పాలంటే, "ఈ సంఘము యొక్క బాస్ ఎవరు?"

నేనే మొదటి వాడిని కావాలనుకున్న తన యొక్క ఇద్దరు సొంత శిష్యుల మధ్య యేసు క్రీస్తువారు కూడ ఈ సమస్యను ఎదుర్కొన్నారు. యాకోబును మరియు యోహాను దేవుని రాజ్యములో చాలా ఉన్నతమైన స్థానములను కోరుకొనిరి. దానినిబట్టి తక్కిన శిష్యులు నిరుత్సాహపడిరి (వారు కూడా "ముఖ్యమైన స్థానమును" కోరుకొనిరి) అప్పుడు యేసు యిలా చెప్పాడు,

> మీలో ఎవడైనను గొప్పవాడైయుండగోరిన యెడల వాడు మీకు పరిచారము చేయువాడైయుండవలెను. మీలో ఎవడైనను ప్రముఖుడై యుండగోరినయెడల, వాడు అందరికి దాసుడైయుండవలెను. మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను (మార్కు 10:43-45).

కొరింథీలో ఉన్న సంఘము విడిపోయింది, దాని యొక్క సభ్యులు మనుష్యులను అనుసరించుచున్నారు. ఏది ఏమైనప్పటికి, వారి యొక్క సమస్యకు మూలము అభిప్రాయ భేదము కాదు. వారిలో దాగియున్న అహంకారము మరియు అతిశయము[1] – అనగా పౌలు 1 కొరింథీలో ఆరు సార్లు, అనగా ఈ అధ్యాయములో మూడు సార్లు (4:6, 18, 19; 5:2; 8:1; 13:4 చూడుము) జ్ఞాపకము చేసెను.

వారి సమస్య ఎలా పరిష్కరించబడుతుంది. వారు సువార్తికుని యొక్క పాత్రను (3వ అధ్యాయములో వివరించిన ప్రకారము) అర్థము చేసుకొనుటలో లోటు కలిగినవారు కారు;

కానీ వారు సరియైన వైఖరిని కలిగియుండుటలో లోపము కలిగియుండిరి. యజమానులుగా ఉండుటకు బదులు దాసులైయుండుట వారు మార్గములను వెతుకవలసినవారై యుండవలసింది. పౌలు అట్టి అవసరాన్ని గుర్తించాడు. 1 కొరింథీయులకు 4వ అధ్యాయములో ఓ దాసుని యొక్క మనస్సును గూర్చి వివరించాడు. ఒక వేళ నేడున్న సంఘాలు తమ సమస్యలను పరిష్కరించుకొనవలెనంటే, సభ్యులు – దాసుడైయుండమంటే ఏమిటో చాలా జాగ్రత్తగా ఆలోచించవలసినవారై యున్నారు.

దాసుని యొక్క మనస్సు ఎటువంటిదై యుండవలెను? 4వ అధ్యాయము దాసుని యొక్క పాత్రను, ఆత్మను మరియు వాని యొక్క లక్ష్యమును గూర్చిన వివరణను అందించుచున్నది.

## నిర్వాహకత్వము: సేవకుని యొక్క పాత్ర

4వ అధ్యాయములో మనము దాసుని లేదా సేవకుని యొక్క పాత్ర – లేదా భూమిపైన అతని యొక్క పని – అనగా నిర్వాహకత్వమును గురించి తెలుసుకొంటాము (4:1–5). పౌలు తనను మరియు అపొల్లోను "క్రీస్తు యొక్క సేవకులమని"[2] వర్ణించుకొనెను. తాము "దేవుని మర్మముల విషయములో గృహనిర్వాహకులము" అని కూడా చేర్చెను (4:1).

### గృహ నిర్వాహకుని బాధ్యతలు

గృహనిర్వాహకుడై యుండుట అంటే ఏమిటి?

(1) గృహనిర్వాహకుడు అనగా వేరొకనికి చెందిన దానిని అప్పగించబడిన వ్యక్తి. తాను కలిగియున్నది ఏదియు వాస్తవముగా తనది కాదు. పౌలు మరియు ఇతరులకు దేవుడు మర్మములు [*musterion*] – అనగా మనుష్యుల ఆత్మలను రక్షించుటకు దేవుని యొక్క ప్రణాళిక అప్పగించబడింది. "మర్మములు" అని తర్జుమా చేయబడిన పదము పౌలు ఉపయోగించిన ప్రకారము క్రీస్తు యొక్క సిలువ మరణము ద్వారా మానవుని రక్షణ అనుదానికి ఉపయోగించబడింది. "ఇది దేవుడు జగత్తు పునాదికి ముందు కలిగి ఇప్పుడు కాలము పరిపూర్ణమైనప్పుడు బయలుపరచబడిన సంకల్పము లేదా ప్రణాళిక."[2] దైవప్రేరేపితులైన ప్రతినిధులు యితరులకు ఆ సంకల్పమును బయలుపరచు బాధ్యతను కలిగియున్నారు.

(2) గృహనిర్వాహకుడు తన యజమానికి ప్రయోజనము చేకూర్చుటకు తనకు కలిగియున్న సమస్తమును ఉపయోగించవలెను. అతడు తన కొరకు కాదు కానీ తన యజమాని కొరకు పనిచేయును. పౌలును మరియు అపొల్లో దేవునికి మహిమ తెలుపుటకు దేవుని వాక్యమును ప్రకటించవలసినవారమైయున్నారు.

(3) గృహనిర్వాహకుడు నమ్మకమైనవాడై యుండవలసినవాడై యున్నాడు (4:2) అనగా తన యజమానుని ప్రయోజనము కొరకు తనకు అప్పగించబడిన మొత్తము ఉపయోగించవలసినవాడై యున్నాడు. గృహనిర్వాహకుని యొక్క పని విలువ అతని యొక్క ప్రయత్నాలనుండి కలుగు తన స్వప్రయోజనముతో కాదు కాని తన పని తన యజమానునికి చేకూర్చు ప్రయోజనములోనే ఉంది.

(4) గృహనిర్వాహకుడు తన నమ్మకత్వమును గురించి లెక్కచెప్పుటకు పిలువబడినవాడు.

### గృహనిర్వాహకుని విలువ లేదా మూల్యాంకనము

గృహనిర్వాహకుడు నమ్మదగిన వాడా కాదాయని ఎవరు నిర్ణయిస్తారు? పౌలు ఈ క్రింది సూచనలు చేసాడు:

*మన యొక్క నమ్మకత్వమును లేదా విశ్వాసనీయతకు ఇతరులు తీర్పు తీర్చరు.* "మీ చేతనైనను, ఏ మనుష్యుని చేతనైనను, నేను విమర్శించబడుట నాకు మిక్కిలి అల్పమైన సంగతి" అని పౌలు చెప్పాడు (4:3ఎ). ఇతరులు తనకు తీర్పు తీర్చుటయనేది అతనికి పెద్ద గొప్ప విషయము కాదు, ఏది ఏమైనప్పటికి, వాస్తవమేమనగా, పౌలు శత్రువులను కలిగియున్నట్లుగా, లేదా కనీసము కొరింథీ సంఘములో తనకు తీర్పు తీరుస్తూ అతనిని అయోగ్యునిగా చూస్తున్నవారు, అతనికి హానిచేయువారు కొందరున్నారని ఈ మాటలు మనకు తెలియజేస్తున్నాయి. అయితే "ఏమనుకొనుచున్నారో లేదా ఏమని ఆలోచించుచున్నారో అది నాకు పెద్ద విషయము కాదు; వారు నాకు తీర్పుతీర్చువారు కారు."

*నమ్మకత్వమును గూర్చియైతే, మన సొంత తీర్పు ప్రాముఖ్యమైనది కాదు అని పౌలు సూచించాడు.* "నన్ను నేనే విమర్శించుకొనను. నా యందు నాకు ఏ దోషమును కానరాదు; అయినను ఇందువలన నీతిమంతుడనుగా ఎంచబడను" (4:3బి, 4ఎ). మంచి మనసాక్షి కలిగియుండుట మంచిది, అయితే అది ఒక్కటే దేవునిని సంతోషపరచగలదనే హామీ లేదు.

*అయితే ముఖ్యమైన సంగతేమంటే లెక్క అప్పజెప్పుటకు ఏదో ఒకరోజు దేవుడు పిలుచును (4:4, 5).* మన గృహనిర్వాహకత్వమునకు తీర్పు తీర్చువారు ఇతరులు కాదు లేదా మనకు మనము కాదుకానీ దేవుడే. అయనే అంతిమ తీర్పుతీర్చువాడు – ఆయనకే మనము గృహనిర్వాకత్వపు లెక్క అప్పజెప్పవలెను. ప్రభువు మరలా వచ్చినప్పుడు ఆయన తీర్పు తీర్చును, ఆయనకు మరుగైయుండునదేదియు లేదు. ఆయనకు మన ఉద్దేశములన్నియు తెలుసును కాబట్టి ఆయన మనుష్యుల హృదయాలకు తీర్పుతీర్చును.

దేవుని సేవకులముగా, అనగా మన ఆధీనములో ఉన్న మన సమయం, మన తలాంతులు మరియు మన డబ్బునుబట్టి మనలను మనము సేవకులముగా మరియు గృహనిర్వాహకులముగా చూసుకొనవలెను గానీ యజమానులుగా కాదు. ఫలితముగా, తన మహిమ కొరకు దేవుడు మనకు అప్పజెప్పిన సమస్తమును ఉపయోగించుటకు ప్రయత్నిస్తాము. గృహనిర్వాహకునిగా మీరు మీకు అప్పజెప్పిన దానియందు నమ్మకముగా ఉన్నారా?

### సేవకుని యొక్క ఆత్మ: వినయం (అణకువ)

సేవకుని యొక్క ఆత్మ – అనగా ఎట్టి ఆత్మచేతనైతే తను తన పాత్రను నిర్వహిస్తాడో అది – వినయం (4:6–21).

పౌలు తననూ మరియు అపొల్లోను ఉదాహరణగా ఉపయోగించాడు. ఆయన యొక్క మాటలు ఆయనకు వర్తిస్తాయి మరియు తక్కినవారికిని వర్తిస్తాయి. "లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదని" (4:6) పౌలు కొరింథీయులను హెచ్చరించెను. "వ్రాసియున్న సంగతులు" అనునది సాధారణముగా పాత నిబంధనను సూచిస్తున్నది. దాదాపు పౌలు సాధారణంగా పాత నిబంధనలో వ్రాయబడిన దానికే కాదు కానీ ప్రత్యేకముగా తన పత్రికలో వ్రాయబడిన వాటి పట్లకూడ ఆసక్తిని కలిగియుండాలని వారికి పిలుపునిచ్చాడు.

విషయమేమనగా, కొరింథీయులు గనుక పాత నిబంధనలో బోధించబడినట్లు జ్ఞానము గూర్చియు, దేవుని సేవకులను గూర్చియు, మరియు అతిశయమును గూర్చి నేర్చుకొనినట్లైయితే వారు విడిపోకుందురు. అయితే ఆశించబడిన ఫలితమేమనగా, వారు ఎప్పుడుకూడా "ఒకరి పక్షమున మరియొకని మీరు ఉప్పొంగకుండునట్లుగా" ఉండాలి. కొరింథీయులు వారిని గూర్చి వారు మరియు వారు తమ ప్రియమైన సువార్తికులను గూర్చి గొప్పలు చెప్పుకొనుచు, మరియు ఇతరులను తక్కువచేసి చూచుట మానుకొనవలెను.

7వ వచనమునుండి 21వ వచనము వరకు గల వచనాలు కొరింథీలో ఉన్న సమస్య యొక్క తాత్పర్యమును ఎక్కువ విస్తరించి చూపినట్లుగా కనిపిస్తుంది. కొరింథీయులు కేవలము ఎవరిని గూర్చి వారే అతిశయించడము మాత్రమే కాక వారు తమ సొంత ఆత్మీయతను బట్టి కూడ అతిశయించుచున్నట్లు ఈ వాక్య భాగము తెలియజేస్తుంది. పౌలు వారిలోగల ఆధిక్యత భావమునకు స్పందిస్తూ మూడు హెచ్చరికలతో వారిలో వినయమును ప్రోత్సహించెను.

"దేవునిపై మీరు ఆధారపడిన విధానం ఒప్పుకొనుట" (4:7 చూడుము). వారు కలిగియున్నదంతయు కూడా వారికి దేవుడిచ్చినదని ఆయన వారికి గుర్తుచేసెను. వారియొక్క మంచితనము, లేదా బలము, లేదా జ్ఞానమునుబట్టి వారు ఏదియు పొందలేదు కాబట్టి వారు అతిశయించుటకు కారణమేమియు లేదు.

"అపొస్తలుల యొక్క త్యాగమును అభినందించండి" (4:8-13 చూడుము) వినయమును వ్యక్తపరచుటకు బదులు కొంతమంది కొరింథీయులు గర్విష్ఠులైరి (4:18, 19 కూడా చూడుము). పౌలు వారి యొక్క అతిశయింపునకు వ్యంగ్యపూరితంగా;[3] దూషణతో స్పందించాడు. వారు తమను తాము "కొదువలేక తృప్తులైనట్లుగా," "ఐశ్వర్యవంతులుగా," "రాజులుగా" చూసుకొనిరి. వారి దృష్టిలో ఇదంతయు కూడా వారు అపొస్తలుల యొక్క సహాయం లేకుండగానే పొందినట్లు అనుకొనియున్నారు ("మేము లేకుండా"; 4:8). అయితే పౌలు యొక్క ఆశయేమనగా వారు అప్పటికే అట్టి స్థితి పొందియుండాలని - కానీ వారు అట్టి స్థితిని పొందియున్నట్లుగా ఇంకా నమ్మలేకపోవుచున్నానని చెప్పుచున్నాడు.

తరువాత వారున్న స్థితికి పూర్తి వ్యతిరేకముగా పౌలు అపొస్తలుల యొక్క పరిస్థితిని వివరించుచున్నాడు: "మరణదండన విధించబడినవారమైనట్టు" (4:9); కొరింథీయులు "జ్ఞానవంతులు" కాగా మేము "వెఱ్ఱివారము"; వారు "బలవంతులైయుండగా మేము బలహీనులము; మీరు ఘనులు, మేము ఘనహీనులము" (4:10). అపొస్తలులు "ఆకలిదప్పులు గలవారు, దిగంబరులు, ... పిడిగుద్దులు తినుచున్నారు, నిలువరమైన నివాసములేకయున్నారు" (4:11). వారు తమ స్వహస్తములతో పనిచేసి కష్టపడుచున్నారు, నిందింపబడియు జీవించుచున్నారు, హింసింపబడియు ఓర్చుకొనుచున్నారు (4:12, 13). కొరింథీయులు తమను తాము "రాజులుగా" తలంచుచుండగా, అపొస్తలులు "లోకమునకు మురికిగాను అందరికి పెంటగాను ఎంచబడియున్నారు" (4:13).

వారిని సిగ్గుపరచవలెనని కాదుకానీ నా ప్రియమైన పిల్లలని మీకు బుద్ధి చెప్పుటకు ఈ మాటలు వ్రాయుచున్నాను అని పౌలు 14వ వచనములో జతపరిచాడు. పౌలు మరియు అపొస్తలులు హింసింపబడుటకు, "పెంటగా" ఎంచుకొనుటకు తగినంత మంచివారుకారని అనుకొనినయెడల, కొరింథీయులు కూడ కారని తెలుసుకొనవలెను. కాబట్టి వారిని వారు చూచుకొనుచున్న విధానము సరియైనదికాదు. పౌలువలే వారు కూడా వినయమును కలిగి

యుండవలసినవారైయున్నారు.

"మీకున్న శక్తిసామర్థ్యము యొక్క పరిధులను గుర్తించండి" (4:18–21 చూడుము). అధ్యాయము యొక్క ముగింపులో వారికి పెద్ద నోరు ఉన్ననూ వారికి గల యోగ్యతలను, వారు బలపరచుకొనలేకపోయిరి అని చెప్పుచూ పౌలు వారి యొక్క అతిశయమును మరియు దురహంకారమును గూర్చి మాట్లాడెను. ఇక్కడ ఆయన కొంతమందికి ఉన్న దురహంకారమును గూర్చి నేరుగా మాట్లాడాడు. వారు "మాటలు మాట్లాడగలిగినను" "నడువక పోయిరి" ఆయన వారిని తమ యొక్క డంబములను నిరూపించుకొనమని సవాలు చేసెను. అంతే కాక "మీ యొద్దకు వచ్చిన ఉప్పొంగుచున్నవారి మాటలను కాదు వారి శక్తినే తెలిసికొందును అని చెప్పెను." ఎంత అసంగతమైనది! వారికున్న తలాంతులు ఏమైనప్పటికిని వారు పౌలుతో పోటి పడలేరు. అపొస్తలునితో సవాలు చేయటము కొంతమట్టుకు వారిని వినయవంతులుగా చేసియుండవచ్చు.

చివరిగా, వారు తమ వైఖరిని మార్చుకొనకుండినట్లైతే తాను "బెత్తముతో" రావలసియుంటుందని పౌలు చెప్పాడు. అయితే ఆయన అలాగు రావడానికి యిష్టపడక సాత్వికమైన "మనస్సుతోనే" రావాలనుకుంటున్నాడు (4:21).[4]

సేవకుడు గొప్పవాడిగా కనబడాలని చూడకూడదు, కానీ వారు వినయమైన ఆత్మను కలిగియుండాలి. మనమెలా అట్టి ఆత్మను పొందగలము? పౌలు కొరింథీయులకు చెప్పిన సూచనలను అనగా మనము కలిగియున్నదంతయు దేవుని యొద్దనుండి వచ్చినదని చెప్పబడిన మాటలను అనసరించవలెను. మనము అపొస్తలులు చేసిన త్యాగాలను అభినందించవలెను, అసలు, వాస్తవముగా మాట్లాడినట్లైతే మనము క్రీస్తు కోసము చేసింది అతిశయించడానికి వీలుకానంత చాలా కొద్దిది మాత్రమే. మనము మనకున్న శక్తి మరియు సామర్థ్యాల యొక్క పరిధిని గుర్తించవలసినవారమై యున్నాము. అప్పుడు మనము సేవకులు ఉండవలసిన రీతిగా వినయముతో ఉండగలము.

## సేవకుని లక్ష్యం: క్రీస్తును అనుకరించుట

సేవకుని లక్ష్యము – అనగా అతని జీవితములో – "నన్నుపోలి" నడుచుకొనుడని యితరులకు చెప్పే విధముగా జీవించుట. పౌలు వ్రాసిన మాటలు ఇవి,

> మిమ్మును సిగ్గుపరచవలెనని కాదు గాని నా ప్రియమైన పిల్లలని మీకు బుద్ధిచెప్పుటకు ఈ మాటలు వ్రాయుచున్నాను. క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేలమందియున్నను తండ్రులు అనేకులు లేరు. క్రీస్తుయేసునందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని గనుక మీరు నన్ను పోలి నడుచుకొనువారై యుండవలెనని మిమ్మును బలిమాలుకొనుచున్నాను. ఇందునిమిత్తము ప్రభువునందు నాకు ప్రియుడును నమ్మకమైన నా కుమారుడునగు తిమోతిని మీయొద్దకు పంపియున్నాను. అతడు క్రీస్తునందు నేను నడుచుకొను విధమును, అనగా ప్రతి స్థలములోను ప్రతి సంఘములోను నేను బోధించు విధమును, మీకు జ్ఞాపకము చేయును (4:14–17).

కొరింథీయులు తన ఆత్మీయ పిల్లలనే భావములో వారిపై కలిగియున్న ప్రేమను ఆధారము చేసుకొని కొరింథీయులను అభ్యర్థించెను (4:14, 15). తరువాత, వారి యొక్క ఆత్మీయ తండ్రిగా పౌలు (4:16) ఈ భూమిపైన తండ్రి తన పిల్లలను తననూ పోలి తాను

నడిపించుచున్న ప్రకారము నడుచుకొనమని చెప్పినట్లు పౌలు "తన్నుపోలి నడుచుకొనమని" (4:16) కోరెను. ఇంకా పౌలు "తిమోతి మీ యొద్దకు పంపుచున్నానియు అతడు క్రీస్తునందు నేను నడుచుకొను విధమును, అనగా ప్రతి స్థలములోను ప్రతి సంఘములోను నేను బోధించు విధమును మీకు జ్ఞాపకము చేయును" (4:17) అని చెప్పెను.

అవును, కొరింథీయులు తనను పోలి నడుచుకొనవలనని పౌలు చెప్పినప్పుడు ఆయన పరిపూర్ణుడైయుండక పోయియుండవచ్చు. తరువాత 11:1 వచనములో అది తాను క్రీస్తును అనుసరించుచున్నాను కాబట్టి మీరును ఆయనను అనుసరించవలెనని కోరుకుంటున్నట్లుగా చెప్పినట్లు తన శ్రోతలు తెలుసుకోవాలని కోరుకొనెను.

ఇతరులు తనను "పోలి నడుచుకొనుమని" చెప్పునట్లు అతను లేదా అతడు లేదా ఆమె జీవించుటయే ప్రతి ఒక్క సేవకుని యొక్క లక్ష్యము. కొంతమంది సువార్తికులు లేదా సువార్తికులుగా ఉన్న విద్యార్థులు తాము చేయునదంతయు అందరు చూస్తున్నారని ఫిర్యాదు చేస్తుంటారు. పౌలు కూడ అటువంటి ఫిర్యాదుచేసియుంటాడనుకొంటూ, ప్రజలు తన జీవితమును గూర్చిన మొత్తము తెలుసుకొని మరింత మేలుకరముగా తనను అనుసరించెదరని పౌలు తనను గూర్చి తెలుసుకుంటున్న ప్రజలను బట్టి దాంతో సంతోషించెను. మనము ఎలా ఉండవలసినవారమైయున్నామో అలాగుండుటకు సాధ్యమైనంతగా ప్రయత్నం చేసినట్లైయితే, ఇతరులు, మనలను చూడటానికి, లేదా మన గూర్చి తెలుసుకొనడానికి తెలుసుకొనుటను అనుమతించుటను బట్టి సంతోషిస్తాము. అప్పుడు మనము కూడ పౌలువలే, "నన్నుపోలి నడుచుకొనుడని" చెప్పగలము.

### ముగింపు

స్థానిక సంఘములు సమస్యలను కలిగియున్నప్పుడు, వారు ఆత్మాభిమానం కలిగిన వారైయుండవలసిన వారైయున్నారు. ఆత్మాభిమానమనే ఉచ్చునుండి తప్పించుకునే ఒక మార్గము పరిచర్య. సహోదరులు ఇతరులకు సేవచేయుటకై అలాగే భౌతికముగా మరియు ఆత్మీయముగా ప్రజలకు సేవచేయుటకై దృష్టిసారించినప్పుడు అసహనమునకు గురిచేయుచున్న అనేక సమస్యలు వెలసిపోవును.

ప్రతి సంఘము సేవచేయుటకై దృష్టిసారించుటకు, ప్రతి సభ్యులు కూడా యజమానిగా కాక, లేదా అధిపతిగా కాక ఒక సేవకునిగా మాత్రమే ఉండుటకు ప్రయత్నించవలసినదైయున్నది. ప్రతి సభ్యుడు కూడా సేవకుని పాత్రను అంగీకరించవలెను మరియు సేవకుని మనస్సును అభివృద్ధి చేసికొనుటకు ప్రయత్నము చేయవలెను. ఒక క్రైస్తవుడు తనను దేవుని యొక్క నిర్వాహకునిగా చూసుకొనవలెను, "నన్ను పోలి నడుచుకొనమని" చెప్పగలిగే విధముగా జీవించవలెను.

---

సూచనలు

[1]NASBలో "దురహంకారి" లేదా "దురహంకారముగా" తర్జుమా చేయబడిన పదము (ఉదాహరణ;1 కొరింథీయులకు 4:6)లో అనునది క్రియారూపములో (*phusioo*) ఉంది. KJVలో "ఉప్పొంగుచున్న" అని అర్థమిచ్చుచున్నది. అది క్రొత్త నిబంధన గ్రంథములో కేవలము 7సార్లు మాత్రమే కనుగొనబడింది. [2]Millard J. Berquist, *Studies in First Corinthians* (Nashville: Convention Press, 1960), 31. [3]ఈ స్థానము వద్ద (7 వచనం) పౌలు వారియొక్క ఉప్పొంగుచున్న

స్థితికి స్పందించు విధానము కొంత మార్పుతో వేరొక విధమైన పదజాలమును ఉపయోగిస్తూ దూషించెను (వ్యంగ్యముగా) (Carl Holladay, *The First Letter of Paul to the Corinthians,* The Living Word Commentary [Austin, Tex.: Sweet Publishing Co., 1979; reprint, Abilene, Tex.: A.C.U. Press, 1984], 62). [4]4:19–21లో పౌలు యొక్క భయము ఆయన వారి విశ్వాసములో వారికి తండ్రి అనే వాస్తవముపై ఆధారపడి నిశ్చయించబడింది (4:14, 15). వారు ప్రభువునందు ఆయన యొక్క పిల్లలు కాబట్టి వారు అతని వంటివారై యుండవలసినవారైయున్నారు (4:16). దానికి బదులు కొందరు ఉప్పొంగుచుండి (4:18); వారు ఎంతమాత్రమును ఆయన మాట వినడానికి ఇష్టపడలేదు. వారు అవిధేయులైన పిల్లలవలె ఉండిరి మరియు వారి తండ్రి యొక్క అధికారాన్ని తిరస్కరించుచుండిరి. వారు గనుక తమ యొక్క విధానములు మార్చుకోకపోతే నేను మిమ్ములను దండించెదను అన్నట్లుగా పౌలు చెప్పెను (4:21)! (Richard E. Oster, Jr., *1 Corinthians,* The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 1995], 120-24.)